
# మారిన మనిషి

కె.వి.గోవిందరావు




అప్పుడే ధనుర్మాసం ప్రవేశించింది. ఈదురుగాలి చలికి జిల్లుమంటున్నా వెన్నెల ఇస్తున్న హాయికి ఆ గ్రామంలోని తూర్పు వీధిలో పెద్దా, చిన్నా ఇండ్ల బైటి అరుగులమీదే కాలక్షేపం చేస్తూ కూర్చున్నారు. మట్టిమిద్దెలు వరుసలు తీరి వున్న ఆ వీధిలో కొట్టొచ్చినట్లు కనిపించేది కొత్తగా రంగులు వేయించుకున్న శరభయ్యగారి ఇనప్పెట్టెలాంటి మేడ ఒక్కటే. ఆ మేడలో ధనాగారమున్న ఇనప్పెట్టె గది తప్ప అంతా ధాన్యగారమే. మేడలో కిందా పైనా ప్రతి గది, ధాన్యపు మూటలతో ఉక్కిరిబిక్కిరై ఆయాసపడే నిండుచూలాలుగా కనిపిస్తున్నది.

మేడ ముందు హాలులో శరభయ్య గుమాస్తా కల్లాలు చేసి వచ్చిన పనివాళ్ళకు గింజలు కొలుస్తున్నాడు. వరండాలో నవారు మంచం మీద దిండుకు ఆనుకుని చుట్టపొగ కైపులో, అరుగు చివర నుంచుని గోలపెడుతూ చెబుతున్న రామి మాటలు వీని విననట్లు శరభయ్య తల ఆడిస్తున్నాడు. శరభయ్యతో ఏ వ్యవహారం ఒక మాత్రాన తెమలదు. అతని దగ్గర అప్పు సప్పు తీసుకోదలచినవాళ్ళు, వ్యవసాయం విషయం మాట్లాడడానికి వచ్చినవాళ్ళు, అయిదారుగురు ఆ వరండాలోనే కూర్చుని చుట్టపొగ పీలుస్తున్నారు.

“దొరా పెద్దమనసు చేసి రక్షించండి. ఈ ముసలితనంలో మీవంటి ప్రభువులే అయ్యో అనకపోతే నాగతేం కాను' పొంగిపొరలే

# ఆడాళ్లూ మీకు జోహార్లు



## నేనందగత్తెను కానా?

కాకాని కమల

నిజానికి ఏ విడ్డూరం చేసినా స్త్రీలకే చెందుతుందేమో! 95 సం॥ల వయసులో బ్యూటీ కంటెస్ట్‌లో పాల్గొనటమేమిటి? పోటీలో నెగ్గటం ఏమిటి? అని ఆశ్చర్యపడుతున్నారా? అమెరికాలోని అర్‌కన్‌సాస్ నగరంలో, ఆర్‌కన్‌సాస్ హెల్త్‌కేర్ అసోసియేషన్‌వారు నిర్వహించిన 'వృద్ధుల బ్యూటీ కంటెస్ట్' ఆ నగర ప్రజల్ని విపరీతంగా ఆకర్షించింది. వేదికపై ఈ కాంపిటీషన్ ప్రారంభం కాక ముందే, ఆడిటోరియం అంతా ప్రేక్షకులతో నిండిపోయింది. అయితే ఈ బ్యూటీ కంటెస్ట్‌లో పాల్గొనేవారంతా ఊహిస్తున్నట్లు అందంగా నడుస్తూ తమ సోయగాల హొయలను ప్రదర్శిస్తూ ప్రేక్షకుల ముందుకు రాలేదు. కొందరు నడవలేని స్థితిలో వీల్ ఛెయిర్‌లో వచ్చారు. మరికొందరు ఇద్దరు మనుషుల భుజాలపై చేతులు వేసి భారంగా నడుస్తూ వచ్చారు. కొందరైతే వంగిపోయిన నడుముతో వచ్చినా అందంగా మేకప్‌తో వచ్చారు. పళ్ళన్నీ వూడిపోయినా తమ బోసినవ్వులతో అందాన్ని ప్రదర్శించే అవ్వలెందరో వచ్చారు. అందరూ 80 సంవత్సరాలు దాటిన వారే. వీరినడుమ జరిగిన ఈ అద్భుత అందాల పోటీలు "క్లారా ఫే బెన్నెట్" అన్న 95 సంవత్సరాల సుందరవదన అయిన బామ్మగారు




గెల్చుకొన్నారు.

ఆ విధంగా అందాల బామ్మగారు రన్నర్ అప్‌గా నిలిచి అందాల సుందరి కిరీటాన్ని కైవసం చేసుకున్నారు.

ప్రవాహంలా వస్తున్న కన్నీటిని ఆపుకుంటూ చెప్పుకుపోయింది, ముసలి రామి. "ఈ సంవత్సరం వచ్చిన పది బస్తాల ధాన్యంలో సగం మీకు తోల్తాను. మిగతా సగం తిండి గింజలకు పెట్టుకుని ఏదైనా పని చేసుకుని బతుకుతాను. ఈ ఆధారం కూడా లేకపోతే నిన్నగాక మొన్న చెట్టులాంటి కొడుకును పోగొట్టుకుని బతికేదెట్లా బాబయ్యా?" శరభయ్య బదులుకోసం రామితోపాటు మిగతా రైతులు కూడా ఎదురుచూశారు. శరభయ్య ఒక్క నిమిషం ఉలకలేదు, పలుకలేదు. కాసేపు ఏదో దీర్ఘంగా ఆలోచించి గట్టిగా ఒకసారి పొగదమ్ము పట్టి చుట్టపీక పారేసి, గ్లాసెడు నీళ్ళు గటగటా తాగి, "వల్లగాదు రామీ పొలంలో వచ్చిన ధాన్యం అంతా బాకీ కింద చెల్లువేస్తే సరి. లేకపోతే ఆ పొలం కాస్తా వేలం వేసి బాకీ వసూలు చేస్తాను" అన్నాడు.

రామి కళ్ళకు చీకట్లు కమ్మినట్లయింది. ఆమె నిజాయితీగల మనిషే. తన ఒక్కగాను ఒక్క కొడుక్కు పట్టణంలో చదువు చెప్పిస్తే, పెద్ద ఉద్యోగం వస్తుందని కలలు కని శరభయ్య దగ్గర అప్పుచేసి వాణ్ణి చదివించింది. కానీ దురదృష్టం దుయ్యబడితే మానవుడేం చెయ్యగలడు. బి.ఏ. పరీక్షలకు కూర్చున్న రామి కొడుకు సెలవులలో, సంధిజ్వరం వచ్చి చనిపోయాడు. రామి కృంగిపోయింది. కొడుకు పోయాక మొత్తం కాలేజీలో అతను ఫస్టున పాసైయ్యాడన్న వార్త విని, రొమ్ము బాదుకుని ఏడ్చింది రామి. మనోవ్యాధితో కొంతకాలం మంచం కూడా పట్టింది. అదృష్టం మనిషికి గిలిగింతలు పెట్టినట్లు, దురదృష్టం గిల్లి ఏడిపిస్తుందేమో. మంచంలోంచి లేచి గంజి తాగి నిలబడగలిగిందో లేదో రామికి శరభయ్య తాకీదు వచ్చింది.

రామికి దారి తోచలేదు. తనస్థితి తలచుకున్ని కంటికి మంటికి ఏకధారగా విలపిస్తూ నిలుచున్నది. శరభయ్య స్వభావం తెలిసి, అతనంటే తమకు నిరసన ఉన్నా అక్కడ చేరినవాళ్ళలో ఎవరు రామి తరపున మాట్లాడలేకపోయారు. ఈ సమయంలో ఆ గ్రామంలో చారిత్రక శిథిలాలు చూడడానికి మద్రాసు నుంచి వచ్చిన ఒక కళాశాల విద్యార్థి బృందం, అదే వీధిన వెళుతున్నది. విద్యార్థి బృందం ముక్కుకు సూటిగా వెళుతున్నా,

"నీ పెరిగిన కొడుకు చనిపోయాడని, పెరిగిన నా బాకీని కూడా చంపుదామను కున్నావా?" రామిని చూసి, శరభయ్య చేసిన ఈ గర్జింపుకు, ఆ విద్యార్థులలో ఒక యువకుడు చకితుడై నిలిచిపోయాడు. మిగతా విద్యార్థులు కొంతదూరం ముందుకు వెళ్ళి ఈ యువకుడు రాకపోవడం చూసి గుమికూడిన జనాన్ని చూస్తూ ఆ విద్యార్థికి ఏదో ఆపద సంభవించిందనుకుని వెనుతిరిగి వచ్చారు.

ఇట్టే పదిమందిని ఆకర్షించగల మెరిసే కళ్ళతో ఆసక్తితో చూస్తూ తమ విషయంలో ఆసక్తి చూపినా యువకుని చుట్టూ రైతులు, కూలీలు గుమికూడారు. ఒక ముసలి రైతు నిర్భయంగా రామి కథ క్లుప్తంగా ఆ యువకునికి క్షణంలో చెప్పాడు.

కథ విని ఆ యువకుడు మందహాసం చేశాడు. ఆ యువకుని చుట్టూ రైతులు చేరడం అతను రామి కథను శ్రద్ధగా విని తనవంక నిర్లక్ష్యంగా చూడడం శరభయ్యకు చిరాకు వేసింది. అర్థంకాని ఆ గొడవ చూసి, మిగతా విద్యార్థులు విసుగుతో ఆ యువకుణ్ణి పోదాం రమ్మని పిలిచారు. ఆ యువకుడు కొంచెం ఆగమని తోటి విద్యార్థులకు సౌంజ్ఞ చేసి, తనకు రామి కథ చెప్పి రైతుతో,

"మీ శరభయ్యకన్నా ఆ చట్టబండ నయం" అన్నాడు చిరునవ్వుతో, వీధి వారగా ఉన్న పెద్ద బండను చూపుతూ. విద్యుద్ఘాతంలా వచ్చిన ఈ విమర్శకు సమయస్ఫూర్తికి రైతులు, కూలీలు తరతమ భేదం మరిచిపోయి ఫక్కున నవ్వారు. మెరపులాంటి ఈ విమర్శకు, రైతులు, కూలీలుచేసిన పరిహాసానికి శరభయ్య నెత్తిన పిడుగుపడినట్లయింది. కోపంతో వణికిపోతూ, కళ్ళల్లో నిప్పులు కురిపిస్తూ "ఎవరు నీవు?" శరభయ్య గర్జించాడు. ఆ యువకుడు మెరిసే కళ్ళతో మళ్ళీ మందహాసం చేశాడు.

"మనిషిని"

"మనిషివి? ఐతే నా విషయంలోనే నీకు సందేహం వచ్చిందా?" శరభయ్య రెట్టించి అడిగాడు.

"ఔను"

"ఏం?"

"దైవ దృష్టిలో మనిషికి అర్థం - కళ్ళు, కాళ్ళు, చేతులు, ఉన్న జీవమని కాదు. హృదయం గల జీవం అని అర్థం. అది లేనప్పుడు?" యువకుడు చిన్నగా నవ్వి ఆగాడు.

సూటిగా జవాబు చెప్పలేక శరభయ్య చికాకుపడి, "నీవెవడివో నన్ను పదిమందిలో అవమానపరిచావు. చట్టుబండతో పోల్చావు. నీ మీద మాననష్టానికి దావా వెయ్యొచ్చు తెలుసా?" అన్నాడు. ఈ బెదిరింపుకు మిగతా విద్యార్థులు ఉద్రేకంతో ముందుకు రాబోయారు. ఆ యువకుడు వారిని వారించి శరభయ్యకు జవాబు చెప్పాడు.

"అభిమానధనులైనవారి మానాన్నికి నిజంగా నష్టం కలిగినప్పుడు చట్టం శిక్షిస్తుంది. నిన్ను గురించి నేను చేసిన విమర్శ వాస్తవమని నేనే ఋజువు చెయ్యగలను."

శరభయ్య ఉద్రేకంతో, కోపంతో ఊగిపోయాడు. "ఊ అదీ చూద్దాం. ఋజువు చెయ్యి." ఈసారి యువకుడు దృఢమైన స్వరంతో చెప్పాడు, " ఆ చట్టుబండ ఎవరికీ హాని చెయ్యదు. ఎండకూ, వానకూ తలవంచి, చల్లని వేళలో తన దగ్గరికి వచ్చినవారికి ఆశ్రయమిస్తుంది. మరి మీరో .. ఎవరికీ సాయం చెయ్యరు. మీ చేతిలో చిక్కినవారిని, మారుమూల దాక్కున్న పురుగును బల్లి పొంచి పొంచి పారిపోకుండా పట్టి నోట వేసుకున్నట్లు వారి ఆర్థిక స్థోమతను హరించి మీకు ధనవంతులు కావాలనుకుంటున్నారు." శరభయ్య ఈ తర్కానికి తట్టుకోలేక పోయాడు. స్వరం పెంచి దుడుకుగా మాట్లాడసాగాడు. "నా ఇంటి ముందు ఏమిటి అధికప్రసంగం. నా బాకీ నేనెట్లానైనా రాబట్టుకుంటాను. ఇచ్చిన అప్పులు వసూలు చెయ్యకుండా, ఉన్నదంతా వీధిలో పారెయ్యమంటావా?"

ఆ యువకుడు ఫక్కున నవ్వి శరభయ్యకు నమస్కరించి వినయంగానే అన్నాడు. "అయ్యా! మీకున్నది వీధిలో పారెయ్యమని నేను చెప్పలేదు. ఊరిలో ఉన్నదంతా మీ ఇంట్లో వేసుకోవద్దని మాత్రమే నా విన్నపం" ఈసారి యువకుడు మంచి సమయస్ఫూర్తితో ఛణుకు విసరడం అందరికీ ఆనందం కలిగించింది. తోటి విద్యార్థులు, రైతులు, కూలీలు పకపకా నవ్వారు. శరభయ్య ముఖాన కత్తివేటుకు నెత్తురుచుక్క లేకుండా పోయింది. కోపంతో కాలిపోతూ, తడబడుతూ అన్నాడు, " ఊరివాళ్ళ డబ్బు నేను పోగుచేసుకుంటే నీకేం నష్టం?"

యువకుడు ఆలోచించనక్కరలేకుండానే జవాబు చెప్పాడు. "నాకేం నష్టం లేదు. నీకేం లాభం లేదు" యువకుడు ఓడిపోయినట్లు శరభయ్య వెకిలి నవ్వు నవ్వి అన్నాడు, "నాకు లాభం లేదా? పిచ్చివాడా. నాకిప్పుడు ఇరవై లక్షలు ఆస్తి ఉంది."

"ఔను. నీవు కష్టపడి, కనిపించినవాళ్ళను కష్టపెట్టి ఇరవై లక్షలు సంపాదించావు. ఎవరికోసం? దేనికోసం? ఎప్పుడైనా ఆలోచించావా?"

యువకుడి ప్రశ్న చేదు మందులాగుంది శరభయ్యకు. తప్పించుకుని పోదామన్నా, కత్తుల బోనులా ఆ యువకుడి ప్రతి మాటకూ ప్రతిధ్వనులు చేస్తూ, నవ్వుతూ రైతులూ, ఆడవాళ్ళు గుమికూడారు. గుంపు పెరిగేకొద్దీ, శరభయ్య గుండెల్లో రైళ్ళు పరిగెత్తసాగాయి.

"ఏం? నా కోసమే. నా సంతానం కోసమే?" శరభయ్య రెట్టించి అన్నాడు, విసుగ్గా, విసురుగా.


యువకుడు బండ పగలకొట్టినట్లు "అబద్ధం" అన్నాడు. "సగం కట్టి నిలచిపోయిన ఈ వూరి అనాథశరణాలయం దగ్గరే నీ చరిత్ర విన్నాం. కోరా పంచతో, చిరిగి మురికి పట్టిన అరచేతుల చొక్కాతో ఒంటిపూట కారపు మెతుకులతో శరీరాన్ని శిక్షించుకుంటున్న నీ కోసం కాదు కదా ఈ ధనరాసులు. నీ సంతానం కోసమన్నావు. ఇది పచ్చి అబద్ధం. డాక్టరు కోర్సు చదువుతూ తను ప్రేమించిన యువతిని కట్నం లేకుండా వివాహం చేసుకున్నాడని, ఒక్కగాను ఒక్క కొడుకును గెంటివేశావట. మరి పాపంలా పెరుగుతున్న ఈ ధనరాశులు నీ సంతానం కోసం కూడా కాదుకదా? నీకు బుద్ధి తెలిసి సంపాదన మొదలయ్యాక చెప్పుకోదగ్గ ఒక్క ధర్మకార్యం చేయలేదుట. నీకు తెలియకుండా ఊరి పెద్దలు చందాలు వసూలు చేసి అనాథశరణాలయం కడుతున్నారని, ఆ స్థలం మీ పెద్దలకు చెందినదనీ, శరణాలయం కట్టకూడదనీ దావా వేశావట. నీ ధనరాశులు సమాజ శ్రేయస్సుకు కూడా కాదుకదా? మరి ఎవరికోసం? దేనికోసం?"

కొడుకు విషయం రాగానే, తనకు తెలియకుండానే శరభయ్య కళ్ళ వెంట నీళ్ళు జలజలా రాలాయి. క్షణంలో ఆ యువకుడి వాదనకు అవమాన భారంతో కుంగిపోయాడు. మరుక్షణంలో ఆ యువకుడు తోటి విద్యార్థులతో కలిసిపోయాడు.

* * *

ఆనాటి సంఘటన శరభయ్యలో అంతం లేని ఆలోచనలకు కారణమైంది. అతని కాలకృత్యాలూ, ఆహారవ్యవహారాలు తారుమారైపోయాయి. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఎడతెరిపి లేకుండా చేసే అతని వడ్డీ వ్యాపారం స్తంభించిపోయింది. నిర్మానుష్యమైన మైదానాల్లో సమాధానం దొరకని ప్రశ్నతో గంటల తరబడి అనుదినమూ సతమతమౌతున్నాడు. శరభయ్య భౌతికంగా మారినా యాభై సంవత్సరాలుగా మొరటుదేలిన అతని మనసు మారిందంటే ఆ ఊరిలో ఎవరూ నమ్మరు, నమ్మలేరు.

కానీ శరభయ్య అంతరంగంలో ఆరని తుఫాను చెలరేగింది. ఆ తుఫాను ధాటికి శరభయ్య శరీరం కృశించినా, అంతరంగంలో అంతర్లీనమైన, జ్వాజ్వల్యమానమైన వెలుగేదో వెలుగుతున్నది. శరభయ్య తనను చూసి తాను నవ్వుకున్నాడు. నవ్వే వాళ్ళను చూసి నవ్వుకున్నాడు. చంచలమైన మనస్సుకు జీవిత లక్ష్యం పరిశీలనతో స్థిరమైన ఆనకట్ట కట్టాడు. అతను కట్టిన మేడలు కూలిపోయాయి,



ధనరాశులు కరిగిపోయాయి. ధాన్యరాశులు తరిగిపోయాయి. శరభయ్య అంతరంగంలో ఎవరెస్ట్ శిఖరంలాంటి జిజ్ఞాస, అతని మూర్తిలో తొణకని హుందాతనం, మాటలో నిశ్చలత పెరిగాయి. గ్రామవాసులు శరభయ్యను చూసి నవ్వుకున్నారు. చప్పట్లు కొట్టి కేకలు వేశారు. అతనికి మతి చలించిందని అతిగా రెచ్చిపోయారు. శరభయ్య వణకలేదు, తొణకలేదు.

శరభయ్య ఆలోచనల్లో శిఖరాగ్రాలు తొంగి చూశాయి. మెరపులాంటి యువకుడు, మరపురాని ఆ సంఘటన తన జీవిత పునాది మీద సమ్మెట దెబ్బకొట్టినట్లయింది. ఆ యువకుని మాటలో ఎంత హుందాతనం? ఎవరికోసం? దేనికోసం? శరభయ్య కాలనియమం లేకుండా ఆలోచించాడు.

నిజమే. తను యాభై సంవత్సరాలు, నికృష్ఠ జీవితం గడిపి సంపాదించిన ధనరాశులకు ఫలితం, లక్ష్యం లేకుండా పోయింది. తను లక్షలు సంపాదించడానికి భౌతికంగా, మానసికంగా, కృంగి కృశించిపోయాడు. కాయకష్టం చేసే చీకూ, చింతా లేని కూలివాడు చిరునవ్వుతో భయంలేని, బరువులేని జీవితం గడుపుతున్నాడు. తనో? భయం, నియమం లేని స్వార్థం, రక్షణభారం ఖర్చు చేయలేని పీనాసితనంతో ఉండి పడే బాధ. ఏదీ సుఖం? ఎంత యోచించినా ఆ యువకుడి మాటలు నిరాధారాలనడానికి శరభయ్యకు మనసు ఒప్పుకోలేదు. తన ధనం తనకూ, తన సంతానానికీ, మానవుడుగా తను ఆదరించవలసిన సమాజానికీ ఉపయోగపడ లేదు. మరి తన కష్టం, బాధ భారం ఫలితంగా పెంచిన ధనం దొంగలకా? నిరుపయోగంగా మరుగుపడడానికా? అనర్హుల చేతుల్లోకి పోవడానికా? ఆలోచించే కొద్దీ శరభయ్య బాధ పెరిగింది. పశ్చాత్తాపం వెల్లువలై ప్రవహించింది. క్రమంగా శరభయ్య ఆలోచనలు కరిగి మార్పు అనే మూసలో దిగి, అచ్చయ్ ఆచరణవైపు మొగ్గాయి.

❋ ❋ ❋


శరభయ్య ముఖంలో చిరచిరలాడే కోపం పోయింది. చిరునవ్వు చిందులాడింది. శుష్కించిన అతని శరీరంపై ధవళవస్త్రాలు దర్శనమిచ్చాయి. అతనిలో అసహ్యత తగ్గి ఆకర్షణ పెరిగింది. శరభయ్య ప్రశాంతంగా తనకు రావలసిన బాకీలు తాలూకు ప్రామిసరీ నోట్ల కట్టలు తీసి లెక్కలు వేసి చూశాడు. ప్రతి వ్యక్తి నుంచీ తను అప్పుగా ఇచ్చిన మొత్తం ఇంతకు ముందే వడ్డీ రూపంలో వసూలైంది.

కానీ లెక్క ప్రకారం ప్రతి ఆసామీ అసలుకు వడ్డీకి పెద్దమొత్తాలే చెల్లించవలసి ఉంది.

ఒక రోజు శరభయ్య తను నిర్ణయించిన తేదీకి టైముకు తప్పకుండా హాజరు కావలసిందని ఆ గ్రామంలో చుట్టుపట్ల గ్రామాల్లో తనకు బాకీపడ్డ ఆసాములందరికీ కబురు పెట్టాడు. ఈ వార్త గ్రామస్థులందరినీ చకితపరిచింది. ఇలా కబురు పెట్టడంలో శరభయ్య అభిప్రాయాన్ని గ్రామస్థులు పలుపలు విధాలుగా చెప్పుకున్నారు. - గడువునాటికి శరభయ్య నివాసమున్న బజారు వీధి గ్రామస్థులతో కిటకిటలాడిపోయింది. ఏదో విచిత్రమైన విషయం జరగనున్నదన్న పుకారువల్ల ఏ గ్రామంలో ఏ సమావేశానికి హాజరుకానంతమంది ఆనాడు గుమికూడారు. శరభయ్య ప్రసన్నవదనంతో ప్రామిసరీ నోట్ల కట్టలు పెట్టుకుని వరండాలో కూర్చున్నాడు. ఒక్కొక్క ఆసామిని పేరు పేరున పిలిచి అతని తాలూకు ప్రామిసరీ నోటు చించి చేతికిస్తూ నమస్కరించాడు. కొందరు వాపసు వచ్చిందే చాలని ప్రతి నమస్కారం చేసి తీసుకున్నారు. మరికొందరు ప్రతిఫలం ఇవ్వకుండా తీసుకోడానికి సందేహించారు. కొందరు ఈ విపరీత పరిణామానికి కారణమేమని ప్రశ్నించారు. శరభయ్య ఎవరితోనూ పలకలేదు. ఉలకలేదు. మందహాసం చేస్తూనే తనపని తాను ముగించాడు. ఈ విచిత్ర సంఘటనవల్ల శరభయ్య విషయమే గ్రామస్థులకు దినదిన చర్చనీయాంశమైపోయింది.

మరుసటి వారంలో శరభయ్య ఆనాథ శరణాలయం తాలూకు నిర్వాహకులను పిలిపించాడు. శరణాలయం నిర్మాణ బాధ్యత తనకే వదలమని విన్నవించాడు. నిర్వాహకులు ఆశ్చర్యంతో, ఆనందంతో అంగీకరించారు. ఐదు ఎకరాల విశాలమైన స్థలంలో శరభయ్య భారీ ప్రమాణంలో నాలుగు శాఖలుగల సమాజ వికాస కేంద్ర భవన నిర్మాణం ప్రారంభించాడు. ఆరు నెలలు రాత్రింబవళ్ళు శ్రమించి పది లక్షల రూపాయల ఖర్చుతో ఒక విద్యాలయాన్ని, ఒక వైద్యాలయాన్ని, ఒక దేవాలయాన్ని, ఒక గ్రంథాలయాన్ని నిర్మించాడు. వికాసకేంద్రం చిరకాల నిర్వహణకు ఐదు లక్షలు విలువచేసే భూములను, తన కొడుకు పేర ఐదు లక్షల ఆస్తిని ఇస్తూ వీలునామా రాశాడు. యోగ్యులైన వారిని ఎన్నుకుని వికాసకేంద్రానికి నిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేశాడు. బీద విద్యార్థులంతా ఉచిత విద్యకోసం విద్యాలయంలో చేరారు. బీద ప్రజలంతా ఉచిత వైద్య సహాయం కోసం వైద్యాలయంలో బారులు తీరి నిలిచారు. ప్రశాంతమైన వాతావరణంలో విశాలంగా కట్టబడిన దేవాలయానికి చుట్టుపట్ల గ్రామస్థులంతా దైవారాధనకు వచ్చారు. పలురకాలైన పత్రికలకు పుస్తకాలకు నిలయమైన గ్రంథాలయన్ని సద్వినియోగం చేసుకోడానికి యువకులంతా ముందుకు వచ్చారు.

మహత్తరమైన సమాజ వికాస కేంద్రాన్ని నిర్మించిన శరభయ్య మానసికంగా ఎంత విశాలంగా పెరిగాడో, శారీరకంగా అంత తగ్గిపోయాడు. దీక్షతో, దక్షతతో ఆరు నెలల



## రాణీ పవరు!

**ముందు** ఐశ్వర్యారాయ్‌ని హీరోయిన్‌గా తీసుకొని, గొడవలతో ఆమెని తప్పించి, అదే స్థానంలో రాణీముఖర్జీని తీసుకున్న అమీర్‌ఖాన్‌కి తిప్పలు మాత్రం తప్పడం లేదు. ఆమె పాత్రకి సినిమాలో అంతగా ప్రాముఖ్యం లేకపోవడంతో, ముందు ఒప్పుకున్నా, తరువాత అమీర్‌ఖాన్‌పై అలకపూనిందట రాణీ. ఆడాళ్ళ గొడవల్లో అసలకే టైం బాగా లేక బాధపడుతున్న అమీర్‌ఖాన్ గొడవెందుకనుకున్నాడో ఏమో, ఆమె పాత్రకి ప్రాముఖ్యత పెరిగేలా మళ్ళీ కథ రాయించాడట. దాంతో రాణీ ఆనందానికి పట్టపగ్గాల్లేకుండా పోయిందట!

అహోరాత్రులు శ్రమించిన ఫలితంగా శరభయ్యకు అజీర్ణవ్యాధి, తద్వారా శూలనొప్పి పట్టుకున్నాయి. క్రమంగా శరభయ్య ఆరోగ్యం దినం దినం క్షీణించింది. నెల తిరక్క ముందే శరభయ్య విషజ్వరానికి గురై సంధిలో మునిగిపోయాడు. అతనికి తరచుగా స్పృహ తప్పిపోయేది. తెలివి వచ్చినప్పుడు శూలనొప్పితో పెద్దగా కేకలు వేసేవాడు.

సమాజ వికాసకేంద్రం నిర్వాహకులు శరభయ్య ఆరోగ్యం తిరిగి పొందడానికి ఎంతో డబ్బు ఖర్చుచేసి ఆ జిల్లాలోని ప్రఖ్యాత డాక్టర్లను పిలిపించారు. కానీ ప్రయోజనం కనిపించలేదు. ఈ స్థితిలో కేంద్రం నిర్వాహకులలోని ఇద్దరు అప్తులు కారు ఏర్పాటుచేసి శరభయ్యను మద్రాసు తీసుకువెళ్ళారు. మద్రాసు పట్టణంలో విచారించి శూలనొప్పికి శస్త్రచికిత్సలో ఇంగ్లండులో తర్ఫీదు పొంది వచ్చిన, మద్రాసులో గొప్పకీర్తి సంపాదించుకున్న డాక్టర్ శేఖర్ నర్సింగ్ హోంలో శరభయ్యను చేర్చారు. డాక్టర్ శేఖర్ కన్సల్టింగ్ రూంలో, స్పృహ లేని శరభయ్యను చూసి నిర్వీణ్ణుడైపోయాడు. కానీ తన ఆవేదనను, ఆవేశాన్ని వ్యక్తపరచలేదు. శరభయ్య విషయమై వచ్చినవాళ్ళు వేసిన ప్రశ్నలకు డాక్టర్ శేఖర్ బదులు చెప్పలేదు. జబ్బు వివరాలు మాత్రం తెలుసుకుని రోగిని పరీక్షించి, ఆపరేషన్ ప్రయత్నంలో నిమగ్నుడయ్యాడు. ఇద్దరు డాక్టర్ల సహాయంతో మూడు గంటల కాలంలో డాక్టర్ శేఖర్ చేసిన ఈ ఆపరేషన్ విజయవంతమైంది. కానీ డాక్టర్ శేఖర్ ఆపరేషన్ పూర్తి అయ్యాక అన్నపానీయాల విషయం మర్చిపోయి శరభయ్యకు తెలివి వచ్చే క్షణాల కోసం అతని పక్కనే కాచుకుని కూచోవడం నర్సింగ్‌హోంలోని వారందరినీ ఆశ్చర్యపరిచింది.

సాయంత్రానికి శరభయ్యకు తెలివి వచ్చి కళ్ళు తెరిచాడు. కానీ డాక్టర్ శేఖర్‌ను చూసి ఏదో స్పష్టంగా గుర్తు రాక ఆలోచనలో పడ్డాడు. డాక్టర్ శేఖర్ తొణకకుండా మందహాసం చేస్తూ కూర్చున్నాడు. కొద్ది క్షణాల్లో శరభయ్యకు గుర్తు స్థిరపడి ఆవేశంలో "శేఖర్" అని లేవబోయాడు. డాక్టర్ శేఖర్, ప్రక్కనే ఉన్న నర్సు శరభయ్యను వారించి పడుకోబెట్టింది. శరభయ్య ఆవేశాన్ని భరించలేక శేఖర్ తండ్రి ముఖానికి దగ్గరగా తలవంచి "ఆవేశపడకండి నాన్నా. మీరు ఉద్రేకపడటానికి ఇది సమయం కాదు. బాగా విశ్రాంతి తీసుకోండి. తరువాత అన్ని విషయాలు మాట్లాడుకుందాం" అని చెప్పి తన సహాయ వైద్యునికి నర్సుకు శరభయ్య విషయమై సలహా ఇచ్చి తన బంగళాకు వెళ్ళిపోయాడు. నర్సింగ్ హోంలోని ఉద్యోగులు, శరభయ్యతో వచ్చినవాళ్ళు ఈ సంఘటనకు, ఎప్పుడూ ఊహించని ఈ తండ్రీకొడుకుల కలయికకు ఆశ్చర్యంతో నిండిపోయారు.

ఆపరేషన్ జరిగిన పన్నెండవ రోజున డాక్టర్ శేఖర్ శరభయ్యను నర్సింగ్ హోం నుంచి డిశ్చార్జి చేసి కారులో తన బంగళాకు తీసుకువెళ్ళాడు. కారులో కూర్చున్న శరభయ్య షష్టిపూర్తి వరకు వ్యర్థమైపోయిన తన జీవితం, తన ధనరాశులు కనీసం చిట్టచివరకైనా సద్వినియోగం కావడం, పన్నెండు సంవత్సరాల క్రితం ఇల్లు విడిచిపోయిన తన కొడుకు ప్రఖ్యాత వైద్యుడై తలవని తలంపుగా తనకీ శస్త్రచికిత్స చేసి ప్రాణభిక్ష పెట్టడం, ఇంతకాలానికి కలుసుకున్న తన కొడుకు తన లోపాలను మరచి ఆదరించడం, తలచుకుని శరభయ్య తనలో తాను మురిసిపోయాడు. బంగళా సమీపించగానే డాక్టర్ శేఖర్ కారు దిగి కారు తలుపు తెరిచి శరభయ్యకు చేయూతనిచ్చి దింపాడు. కారునుంచి బయటికి వచ్చిన శరభయ్య దృష్టి తమకు పది గజాల దూరంలో వస్తున్న యువకుణ్ణి ఆకర్షించింది. తనకు తెలియకుండానే ఆవేశం ఆవహించిన శరభయ్య బిగ్గరగా "మనిషి మనిషి" అనికేకపెట్టాడు. పది క్షణాల క్రితం, తనతో ఉత్సాహంగా మాట్లాడిన శరభయ్య ఇలా కేకపెట్టడం చూసి డాక్టర్ శేఖర్ నివ్వెరపోయాడు. కానీ పరిశీలించి చూడగా శరభయ్య పట్టలేని సంతోషంతో చేతులు చాచి తమవంక వస్తున్న యువకుడి వంకే చూస్తున్నాడు. తీరా ఆ యువకుడు దగ్గరకు వచ్చాక శరభయ్య గట్టిగా కౌగలించుకుని శేఖర్ వంక చూసి "ఇదుగో ఈ జ్ఞాని నా అజ్ఞానాన్ని పోగొట్టాడు. ఈ ఆదర్శయువకుణ్ణి కన్న తండ్రి ఎంత ధన్యుడో" అన్నాడు. డాక్టర్ శేఖర్ ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ ఆ యువకుడి భుజం మీద చెయ్యి వేసి తండ్రి వంక తిరిగి అన్నాడు.

"ఈ యువకుణ్ణి కన్న తండ్రీ అదృష్టవంతుడైతే, ఆ తండ్రిని కన్న నీవు మరింకా అదృష్టవంతుడివి కావా?" శరభయ్య తన చెవులను, కండ్లను నమ్మలేకపోయాడు. తను విన్నవి, తను చూస్తున్నవి నిజమేనా? ఆ జ్ఞాని తన మనుమడా.. ఔను. తన కొడుకు శేఖర్ కన్న తానే అదృష్టవంతుడు. శరభయ్య తన్మయత్వంతో మనుమడిని తనివితీరా ఆలింగనం చేసుకున్నాడు. కొడుకు, మనుమడు భుజాలమీద చేతులు వేసి, స్వర్గధామంలోకి నడిచి వెళ్ళినట్లు బంగళా వరండాలో నిలుచుని చిరునవ్వులతో ఆహ్వానిస్తూ నిలుచున్న కోడలు సుజాత వంక నడిచాడు. శేఖర్‌ను, సుజాతను చూసి "తనకు జ్ఞానోదయం చేసిన మనుమడు మానవుడు కాదోయ్ మహిమాన్వితుడు" అన్నాడు. శేఖర్, సుజాత, యువకుడు నవ్వుల్లో మునిగి పోయారు. ✱

# గుట్ట మీది చెట్టు

మొన్న రైల్లో వెళ్తున్నప్పుడు
కళ్ళ కిటికీ తెరుచుకుంది.
దూరంగా ఎత్తైన గుట్టమీద ఒంటరి చెట్టు
కనిపించింది.
నిశ్శబ్దాన్ని చుట్టుకున్న నిరంతర తపస్వినిగా
ఉన్నత భావాలను ఉత్తాల శిఖరంగా మలచుకొన్న
మనస్వినిగా...
కాసేపు రైలు ఆగిపోతే బాగుండు
తపసులోకి ప్రయాణించవచ్చు...
మౌన యోగ రేఖాగణితంలోని అంతర్గత కోణాన్ని
కొమ్మల్లో కొలతలు చేసుకుని
గుట్టగుండెల్లోకి దిగబడిపోయిన వేళ్ళతో
ఆంతరిక ద్రవాలనాస్వాదిస్తూ
నిశ్చలంగా, నిజంగా ఎంత శబలత్వం..?
పిట్టల్ని పిలిచి మంత్రోపదేశం చేసిందోయేమో
పల్లవుల హల్లీసకంతో నాదాలు కలుపుతున్నాయి.
పరిమళ పంచాంగాన్ని పఠిస్తున్నదేమో
పరిసరాలు పద్యాలయ్యాయి
సంధ్యా సూర్యుడ్ని చల్లబరచటానికేనేమో
కొమ్మ రెమ్మల్ని వంచుతోంది.
కళ్ళు తెరిచే ఉషస్సుకు పత్ర సురటి వీవెనకోయేమో
కాలాన్ని కౌగలించుకుంది
నల్లమబ్బు తునకలకు వనలావణ్యం యివ్వడానికో
యేమో
చిగురు చినుకులు చల్లుతోంది.
ఆకుల అలవోక కులుకుల్లోని ఆత్మ విన్యాసాన్ని
పూల నక్షత్రాలుగా పుణికి పుచ్చుకుంది.
ఎవరూ చెక్కని శిల్పమిది
తనకుతానే తొణికిసలాడే సౌందర్య సంపదగా
ఎదిగింది
గాలిబ్...!!
రేపు మళ్ళీ వచ్చేటప్పుడు నా కళ్ల కిటికీ
తెరుచుకుంటుందంటావా

-సాంధ్యశ్రీ